క్లుప్తంగా

ఆలయ సిబ్బందికి చీరల పంపిణీ

దిల్‌సుఖ్‌నగర్: దసరా పండుగ సందర్భంగా ఖిల్లా మైసమ్మ ఆలయంలోని ఆలయ సిబ్బందికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి ఆదివారం చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ఆర్‌కేపురం డివిజన్‌లోని ఉన్న ఆలయాలలో పని చేస్తున్న సిబ్బంది దసరా సందర్భంగా చీరలు అందజేస్తున్నానని తెలిపారు.

అందరికీ శుభాలు కలగాలి: మంత్రి సబితారెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: ప్రజలు సుఖ సంతోషాలతో దసరా పండుగను జరుపుకోవాలని, ఈ దసరా అందరికీ విజయాలు, శుభాలను కలుగజేయాలని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. విజయదశమి సందర్భంగా ఆదివారం ఆమె మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి తనను దీవించాలని, మహేశ్వరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతామన్నారు.

అలరించిన 'శ్రీకృష్ణసత్య'

వనస్థలిపురం: శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా శ్రీమతి పంపన లక్ష్మీదేవి, ముసలయ్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వనస్థలిపురం సచివాలయనగర్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం హాల్‌లో శనివారం రాత్రి శ్రీకృష్ణసత్య పౌరాణిక పద్య నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీకృష్ణుడిగా పంపన వెంకటేశ్వర్ రావు, సత్యభామగా జి.కవితారెడ్డి, నరకాసురుడిగా వి.సూర్యప్రకాష్, నారదుడిగా మంగపతిరావు, దేవేంద్రుడిగా నమఃశివాయ, దంభాసురుడిగా ప్రసాద్, లంభాసురుడిగా ఎల్.బుగ్గయ్య, శుక్రాచార్యుడిగా సీహెచ్‌వీఆర్‌కే మూర్తి నటించి ఆహూతులను అలరించారు.

జీహెచ్ఎంసీ కార్మికులకు చీరలు అందజేత



నాగోలు: దసరా పండుగ సందర్భంగా కొత్తపేట ప్రజనివాస్ ఫేజ్–2 కాలనీ అధ్యక్షుడు కొత్త తిరుమల్ అధ్వర్యంలో ఆదివారం జీహెచ్ఎంసీ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పాల్గొని చీరలను అందజేశారు.

సందడిగా సద్దుల బతుకమ్మ



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబురాలు ఆదివారం సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిశాయి. మలక్‌పేట, ఎల్బీనగర్ నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. రకరకాల పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒకచోటకు చేర్చి నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ కోలాటం, దాండియా ఆడుతూ ఉత్సాహంగా గడిపారు. అనంతరం బతుకమ్మలను కొలనుల్లో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. – మలక్‌పేట/ఎల్బీనగర్ జోన్ బృందం



మన్సూరాబాద్ సరస్వతినగర్‌లో...



వాసవి కాలనీలో బతుకమ్మను పేర్చుతున్న మహిళలు



అల్కాపురి పార్కులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



దిల్‌సుఖ్‌నగర్ గౌతంనగర్‌లో ...



వాసవి కాలనీలోని అష్టలక్ష్మీ ఆలయం వద్ద ..



అష్టలక్ష్మీ ఆలయం ముందు బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చైతన్యపురిలో...



బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లో ...



మన్సూరాబాద్‌లో ...



చంద్రపురి కాలనీలో ....



మన్సూరాబాద్ చెరువు వద్ద...



చింతలకుంటలో...

మరింత అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి: ఎమ్మెల్యే

హస్తినాపురం: నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించి ఎల్‌బీనగర్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హస్తినాపురం డివిజన్‌లోని రోషన్‌దొలా, సూర్యటౌన్‌షిప్ కాలనీ, ఖాద్రీ కాలనీలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనాలలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేర్చానని, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మరోమారు తనను శాసనసభ్యునిగా గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆండోజు సత్యంచారి, మాజీ కార్పొరేటర్ పద్మానాయక్, హనుమాన్‌టెంపుల్ ధర్మకర్తల మండలి సభ్యుడు నారగోని శ్రీనివాస్‌యాదవ్ రఘుమారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

వనస్థలిపురం: వనస్థలిపురం డివిజన్ శక్తినగర్ కాలనీకి చెందిన బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మైనార్టీ సెల్ డివిజన్ ఇన్‌ఛార్జి సలీం, వేణు, నరేష్ తదితర వంద మంది యువకులు ఆదివారం బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, కమలా సుధీర్‌రెడ్డి, లగ్గోని శ్రీధర్‌గౌడ్, గడ్డం మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ చేరిన వారితో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. వేడుకల్లో 8వ రోజైన ఆదివారం ఉదయం సుదర్శన హోమం, సూర్య ప్రభ వాహనంపై తిరువీధి ఉత్సవం, శ్రీవారి కల్యాణం, అన్నప్రసాద వితరణ, సాయంత్రం చంద్రప్రభ వాహనంపై తిరువీధి ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కె.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, వైస్ చైర్మన్ జగదీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనప్రియ హోమ్స్‌లో..

చింతలకుంట జనప్రియ హోమ్స్‌లోని గోదా పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో త్రయోవింశ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం బలిహరణం,



సచివాలయ నగర్‌లోని వేంకటేశ్వర ఆలయంలో ..

శ్రీవారి కల్యాణోత్సవం, అన్నమహాప్రసాదం, రథంపై ఉత్సవ మూర్తుల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమాలలో శ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి, ఆలయ ఫౌండర్ చైర్మన్ పీవీ నరసింహారావు, కార్యదర్శి కె.మహేష్‌బాబు, ప్రధాన అర్చకులు పరవస్తు రంగాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వరదాచార్యులు పాల్గొన్నారు.

బీసీ యువ నేతను వరించిన బీజేపీ టికెట్

- యాకుత్‌పురా అభ్యర్థిగా వీరేంద్రబాబు యాదవ్
- పాతబస్తీలో గెలిచి కాషాయం జెండా ఎగురవేస్తాం

సైదాబాద్: యాకుత్‌పురా నియోజకవర్గ బీజేపీ టికెట్ వీరేంద్రబాబు యాదవ్‌ను వరించింది. నియోజకవర్గం నుంచి పోటీకి పలువురు నాయకులు ఆసక్తి చూపుతూ పార్టీకి దరఖాస్తు చేసుకున్నా, పార్టీ అధినాయకత్వం మాత్రం వీరేంద్రబాబుకే అవకాశం కల్పించింది. ప్రసుత్తం బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్న ఆయన గతంలో పార్టీలో పలు బాధ్యతలు నిర్వహించారు. నియోజకవర్గంలోని వినయ్‌నగర్ కాలనీ నివాసి అయిన వీరేంద్రబాబు 2011 నుంచి బీజేపీలో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారు. విద్యావంతుడు, బీసీ యువ నాయకుడికి పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించడంతో యాకుత్‌పురా నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, బీజేపీ అధిష్టానం టికెట్ కేటాయించిన నేపథ్యంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా యాకుత్‌పురాలో గెలిచి పాతబస్తీలో కాషాయ జెండా ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

వివరాలు...

పేరు: ఎస్.వీరేంద్రబాబు యాదవ్
పుట్టిన తేదీ: 13-06-1974
విద్యార్హతలు: బీఎస్సీ, ఎంబీఏ.
కుటుంబం: భార్య, కుమారుడు, కుమార్తె
వృత్తి: వ్యాపారం
నియోజకవర్గం: యాకుత్‌పురా



ఘనంగా ఎమ్మెల్యే బలాల జన్మదిన వేడుకలు

మలక్‌పేట: నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆదివారం మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘాలు, పార్టీ నాయకులు ఆయన్ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలివాహననగర్ యూపీహెచ్‌సీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోనగిరి మధుమోహన్, మైలపాక రాంచందర్, చిట్టిపాక ప్రభాకర్, డాక్టర్ నాగరాజు, సాయికుమార్, సుమంత్, రాజు, కృష్ణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



బలాలను సన్మానిస్తున్న నాయకులు

మలక్‌పేట కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి

చాదర్‌ఘాట్: మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు అందరం కలిసి కృషి చేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ తెలిపారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ నాయకులు పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణ యాదవ్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, మదన్‌బాబు, బాబు శ్రీనివాస్, సంఘిరెడ్డి, మహేష్, లింగాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



కొత్తపేట శివగంగ కాలనీలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



బీఎన్‌రెడ్డినగర్ ఎస్‌కేడీ నగర్‌లో.. కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు



వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లోని కనకదుర్గ ఆలయంలో చండీహోమం

దుర్గమ్మా.. దయ చూడు!



మాతామైదాన్‌లో అమ్మవారికి హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు



విజయదుర్గామాతను దర్శించుకున్న యాకుత్‌పురా బీఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి



ఆర్‌కేపురంలో.. దుర్గాదేవిగా ప్రత్యంగిరా దేవి

దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలు ఎల్బీనగర్, మలక్‌పేట నియోజక వర్గాల పరిధిలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో 8వ రోజైన ఆదివారం ఆలయాలు, మండపాల్లో కొలువైన అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చనలు నిర్వహించారు. చండీహోమం, అమ్మవారికి పల్లకి సేవ, భక్తులకు అన్నదానం వంటివి నిర్వహించారు. స్థానిక కాలనీవాసులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. – మలక్‌పేట/ఎల్బీనగర్ జోన్ బృందం



ప్రత్యంగిరా ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు



కొత్తపేటలోని కనదుర్గమ్మ ఆలయం వద్ద... ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా తదితరులు



సైదాబాద్ పెద్దతోటలోని వాగామ్రి దుర్గామాత వద్ద హోమం

యువకుడి అదృశ్యం

చాదర్‌ఘాట్: యువకుడు అదృశ్యమైన ఘటన చాదర్‌ఘాట్ పీఎస్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఉస్మాన్‌పురాలో నివసించే ఎస్.యాదమ్మ ఇళ్లలో పని చేస్తోంది. ఆమె కుమారుడు నీరుటి వినోద్ (26) గత నెల 24న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అంతటా విచారించిన కుమారుడి ఆచూకీ తెలియకపోవడంతో యాదమ్మ చాదర్‌ఘాట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆకట్టుకున్న 'నాట్య సౌరభం'

సైదాబాద్: దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మీనగర కాలనీలోని భక్తసమాజంలో శ్రీవేంకటేశ్వర ఆలయ కమిటీ, వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నాట్య సౌరభం పేరిట నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకుంది. వర్ధమాన కూచిపూడి నృత్య కళాకారిణులు సంస్కృతి, అలేఖ్య, కుషి, కౌముదిల ప్రదర్శనలు ఆహుతుల్ని విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైఎస్ఆర్ మూర్తి, నరసింహమూర్తి, నరేంద్రరెడ్డి, సుబ్రహ్మణ్యశాస్త్రి, భానుప్రసాద్, సత్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.